ప్రజాశక్తి

శుక్రవారం 13 జనవరి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







మహాసభలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఉద్యమం ఉధృతం

మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ స్వర్ణోత్సవ మహాసభలో నేతల పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : ధరలు, పన్నుల భారాలు పెంచుతూ, మున్సిపల్ కార్మికులు వేతనాలు మాత్రం పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పలువురు సిఐటియు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి జగన్ తన పదవిని మాత్రం శాశ్వతం చేసుకునే పనిలో మునిగితేలుతున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) స్వర్ణోత్సవ మహాసభ గురువారం స్థానిక ఎంబివికె ఆడిటోరియంలో జరిగింది. ముందుగా యూనియన్ పతాకాన్ని సీనియర్ నాయకులు (మిగతా 4లో)

కిటకిట

బస్టాండ్, రైల్వేస్టేషన్లలో ప్రయాణీకుల రద్దీ

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్లలో ప్రయాణీకుల రద్దీ పెరిగింది. ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్, బెంగుళూరు తదితర సుదూరు ప్రాంతాల నుంచేగాక విదేశాల నుంచి సైతం విచ్చేసి విజయవాడ మీదుగా తమ తమ స్వగ్రామాలకు ప్రయాణికులు తరళివెళుతున్నారు.



ప్రయాణీకులతో రద్దీగా ఉన్న విజయవాడ బస్టాండ్

విజయవాడ బస్‌స్టేషన్‌లో బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం రాత్రి వరకు 120 సర్వీసుల ద్వారా ఒక్కరోజులోనే ఆరు వేల మంది ప్రయాణికులను తరలించినట్లు ఎన్‌టిఆర్ జిల్లా రీజనల్ (మిగతా 6లో)

టోల్ గేట్ల వద్ద భారీగా వాహనాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, కంచికచర్ల : సంక్రాంతి నేపథ్యంలో తెలంగాణ ప్రాంతం నుండి ఆంధ్రాకు వచ్చే ప్రయాణికుల వాహనాలతో జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు సమీపంలో గల జిఎంఆర్ టోల్ గేట్, కీసర టోల్‌గేట్ల వద్ద వాహనాల రద్దీ భారీగా పెరిగింది. హైదరాబాద్–విజయవాడ మార్గంలో 65 నెంబర్ జాతీయ రహదారిపై ఉన్న పంతంగి టోల్‌గేట్ వద్ద వాహనాల రద్దీ పెరిగింది. విజయవాడ వైపు 10 గేట్లు తెరిచినప్పటికీ 200 మీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. దీంతో టోల్ గేట్ సిబ్బంది ఫాస్ట్‌టాగ్‌లతోపాటు వాహనాల వద్దకు వచ్చి స్కానర్ల ద్వారా టోల్ గేట్ రుసుమును చెల్లించుకుంటూ వాహనాలను తర్వగా టోల్ గేట్ దాటిస్తున్నారు.

ప్రైవేటు ట్రావెల్స్ దందా

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి : సంక్రాంతి సీజన్లో ప్రైవేట్ ఆపరేటర్లకు ఉన్న గిరాకీని ఆసరాగా చేసుకుని 50 నుంచి వంద శాతం వరకూ రేట్లు పెంచారు. సాధారణ రోజుల్లో విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లేందుకు నాన్ ఏసి రూ.700 నుంచి రూ. 800, ఏసీ రూ.800 నుంచి రూ.1000 వరకు ఉండేవి. ఇప్పుడు నాన్ ఏసి రూ. 1400 నుంచి రూ.1900 వరకు, ఏసీ రూ.1600 నుంచి రూ.2వేల వరకు పెంచారు. ఇక స్లీపర్ రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. రూ.2500 నుంచి రూ.3500 వరకు విక్రయిస్తున్నారు. బందరు రోడ్డులోని పోలీస్ కంట్రోల్ రూమ్, బెంజిసర్కిల్, పడమట, బస్ స్టేషన్ ప్రాంతాల్లో ప్రైవేటు ట్రావెల్స్ వల్ల వాహనాలు నిలిచిపోతున్నాయి.



సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

ఉపాధ్యాయులంతా ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలి

పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు పిలుపు వార్త 6 పేజీలో



భవానీ ద్వీపంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభం

భారీగా బోటు ఛార్జీలు పెంపు

వార్త 6 పేజీలో



మచిలీపట్నంలోని డిఇఒ ఆఫీసు వద్ద ఆందోళన నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

విధి విధానాలు ప్రకటించాలని ఉపాధ్యాయుల ధర్నా

వార్త 6 పేజీలో

కొక్కొరొకో

- పందేలకు బరులు సిద్ధం !
- జూద క్రీడలకు ఏర్పాట్లు
- వ్యవసాయ భూములకు ఎకరానికి రూ.20 వేల వరకు అడ్వాన్స్‌లు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

"కోడి పందేల రాయుళ్లను, జూదరులను అరెస్టులు చేస్తున్నాం. కోడి పందేలు, జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అని పోలీసులు చెబుతున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండా పోతోంది. పండుగకు కొద్ది రోజుల ముందు హడావుడి చేసిన పోలీసులు...ఆ తర్వాత పండుగ మూడు రోజులూ జరిగే జూద క్రీడలను మాత్రం ఆపలేకపోతున్నారు. సంక్రాంతి పండగ సంప్రదాయం ముసుగులో పేకాట బరులు, జూద క్రీడలు నిర్వహించడం ప్రతి ఏటా రివాజుగా మారిపోయింది. ఈనెల 14, 15, 16 తేదీల్లో భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో కోడిపందేలు, జూద క్రీడల నిర్వహణకు కృష్ణాజిల్లాలో పలు ప్రాంతాల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. వీటి నిర్వహణకు కొన్ని చోట్ల వ్యవసాయ క్షేత్రాలను, మరికొన్ని చోట్ల ఖాళీ ప్రదేశాలను ఇప్పటికే చదును చేస్తున్నారు. వ్యవసాయ క్షేత్రాల్లోని మినుము, ఇతర పంటలను దున్ని చదును చేయడానికి ఇప్పటికే భూ యజమానులతో నిర్వాహకులు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని మోపిదేవి, కొడాలి, ఘంటసాల తదితర ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో పందేలకు ఎకరానికి రూ.25 వేల చెల్లించేలా ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయా ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలను చదును చేస్తున్నారు. మూడు రోజులపాటు ఎటువంటి ఆటంకాలు లేకుండా కోడి పందేలు నిర్వహించుకునేందుకు అధికార పార్టీ నేతల సిఫార్సులు కోసం కొందరు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సగటున (మిగతా 6లో)

పోలీసుల మధ్య అంతర్గత పోరు

ప్రజాశక్తి - గన్నవరం : పేకాట, జూదం విషయంలో గన్నవరం డివిజన్, సర్కిల్ పోలీసుల మధ్య అంతర్గత పోరు సాగుతున్నట్లు తెలిసింది. స్టేషన్లోని ఓ అధికారికి పేకాట నిర్వాహకులు ఇస్తున్న 'సమర్పణలు' ఆయనే తీసుకుని మిగిలిన వారికి రిక్త హస్తాలు చూపడంతో వివాదం తలెత్తినట్లు తెలిసింది. ఓ పోలీసు అధికారి పది మంది సిబ్బందిని ఓ బృందంగా ఏర్పాటు చేసి జూదాలు సాగే ప్రాంతాల్లో మఫ్టీలో తిప్పుతున్నట్లు తెలిసింది. మంగళవారం రాత్రి గన్నవరంలో సాగుతున్న పేకాట శిబిరంపై ఆ బాస్ ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేసి 24 మందిని పట్టుకుంది. రూ.1.56 లక్షల నగదు, 26 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసున్నట్లు చెబుతున్నారు. అయితే జూదరులు మాత్రం రూ.4 లక్షల వరకు డబ్బులు తీసుకున్నట్లు చెప్పడం గమనార్హం. గన్నవరం ప్రాంతంలో మూడేళ్లుగా పేకాట శిబిరాల విషయంలో (మిగతా 6లో)



గుడివాడ ప్రాంతంలో ఏర్పాటు చేసిన శిబిరం



విజయవాడ రూరల్ మండలం అంబాపురంలో బరికి పూజలు చేస్తున్న దృశ్యం

ఇదెక్కడి సంప్రదాయం రా...బాబూ..!

బరుల ఏర్పాటుకు పూజలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : కోడి పందేల బరుల ఏర్పాటు నిమిత్తం ఎంపిక చేసుకున్న ప్రదేశానికి కొత్త సంప్రదాయంగా పూజలు కూడా నిర్వహిస్తున్నారు. పూజారులను తీసుకొచ్చి కర్రకు పసుపు, కుంకుమ వంటివి రాసి పూజలు చేస్తున్నారు. ఆ తర్వాత బరుల ఏర్పాటు పనులు ప్రారంభిస్తున్నారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం పంచాయతీ పరిధిలో నిర్వాహకులు పూజారులను తీసుకొచ్చి పూజలు చేశారు. ఈదశ్యాలను చూసినవారు ఇదెక్కడి సంప్రదాయం రా...బాబూ అంటూ విస్తుపోతున్నారు. పోలీసులు హెచ్చరిస్తున్నా, అక్కడక్కడా తనిఖీలు నిర్వహించి కోడి కత్తులు స్వాధీనం చేసుకుంటున్నా నిర్వాహకులు ఏ మాత్రం లెక్క చేయడం లేదు.

స్వామి వివేకానందకు ఘన నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెదేపా నేతలతో కలిసి శ్రీరాం రాజగోపాల్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, షేక్ సత్తార్, గుత్తా సురేష్, కర్రి చిన్న, సామినేని మనోహర్, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వరరావు,గెల్లా వైకుంఠేశ్వరరావు, మారెపల్లి బాషా, షేక్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో ఆయన విగ్రహానికి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, కౌన్సిలరు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరులోని నాగార్జున, శ్రీనిధి టెక్నో స్కూలలో స్వామి వివేకానంద జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీనిధిలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించగా, నాగార్జునలో విద్యార్థులు వివేకానంద రూపలో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల ప్రి న్సిపాల్స్ కె.నరసింహారావు, ఆర్.వెంక ట నారాయణలు మాట్లాడుతూ స్వా మి వివేకానంద దేశానికి ఇచ్చిన సందే శాన్ని వివరించారు. ఆయన బోధనల ను విద్యార్థులు పాటించాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

విద్యార్థులకు సృజనాత్మక నైపుణ్యం అవసరం

ప్రజాశక్తి-మైలవరం : విద్యార్థిని విద్యార్థులు సృజనాత్మక నైపుణ్యాలు ప్రదర్శించటం చాలా అవసరమని ఎల్.బి. ఆర్. సి.ఈ. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.అప్పారావు అన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నేషనల్ యూత్ ఫెస్టివల్ డేను వివేకానంద జయంతి సందర్భంగా ఐసీసీ సహేలి గర్ల్స్ క్లబ్,ఎన్ఎస్ఎస్ యూనిట్,ప్రకృతి క్లబ్ తో కలిసి రంగోలి, కైట్ ఫెస్టివల్, షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివ హరి ప్రసాద్,వివిధ విభాగ అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెలగలేరులో ఫ్లెక్సీ కలకలం



ప్రజాశక్తి-మైలవరం : సినీ హీరో నందమూరి బాలకష్ణ నటించిన చిత్రం వీరసింహారెడ్డి గురువారం విడుదల సందర్భంగా జి. కొండూరు మండలం వెలగలేరు గ్రామంలో అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కలకలం సష్టించింది. బాలకష్ణ, దివంగత ఎన్టీ రామారావు, స్థానిక శాసనసభ్యులు వసంతకష్ణ ప్రసాద్, ఫొటోలతో ఈ బ్యానర్ను ఏర్పాటు చేశారు. ఇటీవల మైలవరం వైసిపి ఎమ్మెల్యే వసంత అధిష్టానం పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం విదేతమే. ఈ నేపథ్యంలో వెలగలేరు వైసీపీకి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు సిహెచ్. అజయ్.ఈ బ్యానర్ను ఏర్పాటు చేశారు. అభిమానంతో బ్యానర్ను కట్టానని మీడియా కు తెలియజేశారు.

ఉపాధి హామీ గ్రామసభ

ప్రజాశక్తి-మైలవరం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీల్లో భాగంగా మండలంలోని తోలుకోడు గ్రామంలో సర్పంచి దుర్గారెడ్డి అధ్యక్షతన గురువారం గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి జి. కొండూరు ఎం.ఈ.ఓ.ఎం. నరసింహారావు, స్వతంత్ర పరిశీలకులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ వంశీకష్ణ ఈసీ, ఉపసర్పంచి ఇంకోలు చంటి, ఎంపీటీసీ రామారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా పనిచేస్తున్న క్లాప్ మిత్రాలు, షడ్మిత్రాలకు,గ్రీన్ జాకెట్స్, మాస్కులు, గ్లౌ జులు, శానిటైజర్లు, హ్యాండ్ వాష్ లిక్విడ్, డేటా లిక్విడ్ సబ్బులు, కొబ్బరి నూనె,తదితర సామాగ్రిని అందజేశారు.

కోడిపందేల బరులు ధ్వంసం



బరులు ధ్వంసం చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : కోడిపందాలు సిద్ధమౌతున్న బరులను రెడ్డిగూడెం పోలీసులు ధ్వంసం చేశారు. తిరువూరు సబ్ డివిజన్ ఎసిపి యం.రమేష్ అధ్వర్యంలో మైలవరం సీఐ ఎల్ రమేష్, రెడ్డిగూడెం ఎస్సై డి. ఆనంద్ కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి కోడిపందాల కోసం ఏర్పాటు చేసిన బరులను ధ్వంసం చేశారు. రంగాపురం గ్రామశివారులో 2 బరులను, కొత్త రెడ్డిగూడెం గ్రామ శివారులో 1 బరిని గుర్తించి డోజర్ తో దున్నించి, బారికేడ్లను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా పందెం రాయుళ్లకు, బరుల యజమానులకు హెచ్చరికలు సీఐ ఎల్ .రమేష్ ,హెచ్చరికలు జారీచేశారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్, 144 అమలులో ఉన్నందున ఎవరూ కోడిపందాలు, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి వద్దని హెచ్చరించారు. అలాగే కోడి పందాలకు పేకాటలకు, స్థలం కానీ షామియానా కానీ లైటింగ్ కానీ సౌండ్ బాక్సులు కానీ ఏ విధమైన ఎక్యుప్ మెంట్ సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించే

విద్యాసంస్థలపై కఠిన చర్యలు

- ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు డిమాండ్

ప్రజాశక్తి-నందిగామ : సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం నందిగామ పట్టణం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్, విద్యా సంస్థలకు సంక్రాంతి సెలవులు ఈనెల 12వ తేదీ నుండి 18 వ తేదీ వరకు సెలవులు ప్రకటించడం జరిగిందనీ, కానీ ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న విద్యాసంస్థలు విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రైవేట్ క్లాసుల పేరుతో విద్యార్థులకు రోజు మొత్తం తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పాఠశాల, కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తరగతులు నిర్వహించే విద్యాసంస్థల దగ్గరికి వెళ్లి విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నందిగామ మండల కార్యదర్శి జి.గోపినాయక్ మండల నాయకులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోమేశ్వరరావు



పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-నందిగామ : చింతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-86 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమ్మేళనం గురువారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా కలుసుకుని బాల్యంలో మధురాను భూతులను ఒకరినొకరు ఆత్మీయంగా పంచుకుని ఆలింగనం చేసుకుని నెమర వేసుకున్నారు. ఆనాటి పూర్వ ఉపాద్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి సత్కరించారు. పూర్వ విద్యార్థులు చనుమోలు సైదులు, కె.హనుమంతరావు, గంగోలు వెంకటేశ్వరరావు, కొమ్మూరు రఘుపతిరావు బలుసుపాటి వీరబాబు, అంజనాదేవి, కపా వతి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులను సన్మానం చేశారు. పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్ర మాలు చేయటంలో ఉత్సాహంగా, ఉత్కంఠ భరితంగా జరిగింది.

అంబరాన్నంటిన సంబరాలు

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : నున్న వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాలలో సంక్రాంతి సంబరాలు వికాస్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురువారం జరిగాయి. విద్యార్థులు నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. ముగ్గుల పోటీలు, పిండి వంటలు, సాంస్కృతిక కార్యక్రమలలో విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎన్ .నర్సిరెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ ఎన్. సత్యన్నారాయణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాన్, డాక్టర్ బి. రమణ, వికాస్ కల్చరల్ క్లబ్ చీఫ్ కోఆర్డినేటర్ కెకెడి వరప్రసాదరావు, కల్చరల్ క్లబ్ కోఆర్డినేటర్స్, అధ్యాపక బందం పాల్గొన్నారు.

పంచాయతీ ఉద్యోగుల సంక్రాంతి సంబరాలు

విజయవాడ రూరల్, నున్న పంచాయతీ లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలు గింటి సంప్రదాయాలని ప్రతిబింబించేలా గురువారం నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ, సచివా లయం ఉద్యోగులు, వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొ న్నారు. పల్లెటూరి వాతావరణం, పాడి పంటలు , ధాన్యం సిరులు ప్రతిబింబించేలా జడ్ పి హైస్కూల్ ప్రాంగణాన్ని తీర్చిద్దిదారు. నిండు తెలుగుదనం, సంప్ర దాయ లంగా ఒణీ, పట్టు పంచెలు పట్టు చీరలు, బంగారు అభరణాలు ధరించి ఆవరణ అంతా తిరుగుతూ సందడి చేశారు. సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలుకుతూ మూడు రోజుల సంక్రాంతి పండుగ విశిష్టత తెలుపుతూ అందమైన రంగవల్లులు వేశారు. అందులో గొబ్బెమ్మలతో అందంగా అలంకరించారు. ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. వివిధ పోటీలలో విజేతలు గా నిలిచిన వారికి ఎంపిడిఓ భార్గవి, పంచాయతీ కార్యదర్శి జి టీ వి. రమణ, ఎం పి టీ సి సరోజినీ లు బహుమతులు అందజేశారు.

పోలీసుల ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : నందిగామ డిఎస్పి జి నాగేశ్వర్ రెడ్డి, జగ్గయ్యపేట సీఐ నాగ మురళి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ఎస్సై రామారావు జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియపరుస్తూ పట్టణంలోని ఆర్టీసీ గ్రౌండ్ నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ క్రీడలు బాల్ బ్యాట్మెంటన్ ఆటలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సిఐ నాగ మురళి మాట్లాడుతూ అందరూ సాంప్ర దాయ క్రీడలు జరుపుకుంటూ ఆనందించాలని కోరారు. అలాగే పట్టణంలో కోడి పందాలు, పేకాటకు ఎటువంటి అనుమతులు లేవని ఎవరు పాల్గొనవద్దని తెలిపారు.

చిల్లకల్లు పోలీసులు ఆధ్వర్యంలో ఆటలు పోటీలు.

మండలంలోని బలుసుపాడు గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'సంక్రాంతి సంబరాలు సాంప్రదాయ క్రీడలు' అనే నినాదంతో చిల్లకల్లు యస్ఐ సిహెచ్ చిన్నబాబు ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు, చైర్ పోటీలు, గొనేసంచే పోటీలు, తగ్ ఆఫ్ వార్ వంటి ఇతర క్రీడలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. యువత చెడు వ్యసనాల వైపు పోకుండా గ్రామాలలో సాంప్రదాయబద్ధంగా ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఎస్ఐ అన్నారు. పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఏ.ఎస్. ఐ శ్రీనివాసరావు, గ్రామ దత్తత హెడ్ కానిస్టేబుల్ గోసు కష్ణయ్య,గ్రామ సర్పంచ్ ఎడ్లపల్లి సూరిబాబు, శీలం ప్రభాకర్ పాల్గొన్నారు.

అంగన్వాడి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

జగ్గయ్యపేట పట్టణంలోని 23, 14 వ వార్డులలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఆయా అంగన్వాడీ వర్కర్లు లక్ష్మీ ఫణి కుమారి, హసీనా, అనంత లక్ష్మీ నరసమ్మ ల సారధ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యురాలు బొజ్జా సౌమ్య పాల్గొన్నారు. చిన్నారులతో కొంత సమయం ముచ్చటించిన సౌమ్య మాట్లాడుతూ భోగి ప్రతి ఒక్కరి కుటుంబంలో భోగభాగ్యాలను నింపాలని, సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి పిల్లలకు తెలియజేశారు. అనంతరం స్థానిక బాలికలు వేసిన రంగవల్లులను చూసి వారికి బహుమతులను అందజేశారు.

తేజ డివిఆర్ కాలేజిలో భోగి సంబరాలు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని తేజ డివిఆర్ కళాశాలలో భోగి పండ్ల పండుగను ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈరోజు తేజ డివిఆర్ కళాశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించి పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేసినట్లు కళాశాల చైర్మన్ ఆళ్ళ రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజ డివిఆర్ కళాశాల ప్రిన్సిపల్స్ ఆదామ్ వలీ, సిరివెళ్ల శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులు షేక్ బాజీ షరీఫ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



'వికాస్'లో నృత్యాలు చేస్తున్న విద్యార్థినీలు



జగ్గయ్యపేటలో ఆటల పోటీలు ప్రారంభిస్తున్న పోలీసులు

నందిగామలో పోలీసు క్రికెట్ టోర్నమెంటు

సంక్రాంతి పండుగ సందర్భంగా అయ్యప్ప స్వామి గుడి సమీపంలో గురువారం నందిగామ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను నందిగామ ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు బ్యాటింగ్ చేయగా సిఐ సతీష్ బౌలింగ్ చేశారు. ఈ సందర్భంగా నందిగామ సిఐ సతీష్ మాట్లాడుతూ సంక్రాంతి సంద ర్భంగా యువత చెడు మార్గంలో కోడిపందాలు పేకాటకు ఆకర్షతులు అవుతున్నారని వాటిలో పాల్గొనడం వల్ల ఆర్థికంగా నష్టపోయి వారి కుటుంబాలకు ఇబ్బందులు వస్తాయన్నారు. ఎస్సైలు సురేష్, పండుదొర సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్యం మరింత చేరువ : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ విధానం ద్వారా వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు. రాష్ట్ర సచివాలయం నుండి గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్తో కలసి పాల్గొన్నారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాలు. ఫ్యామిలి డాక్టర్, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కోవిడ్ ఎక్స్ గ్రేషియా, నాడు-నేడు, బాల్య వివాహాలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, ప్రాధాన్యత భవన నిర్మాణాలు, జగనన్న స్వచ్ఛ సంకల్పం, వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష, జలజీవన్ మిషన్ తదితర అంశాలపై ఆయన కలెక్టర్లతో సమీక్షించారు. ఆయా అంశాలపై పురోగతిని వివరించడంతో పాటు జిల్లాకు నిర్దేశించిన పనులపై చర్యలు తీసుకోనున్నట్లు ఆయనకు కలెక్టర్ తెలిపారు. ఫ్యామిలీ పిజిషియన్ కాన్సెప్ట్ విధానం వల్ల గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్, ఎఎన్ఎం, ఆశా వర్కర్ల సమన్వయంతో ఫ్యామిలీ డాక్టర్లు ప్రజలకు వైద్యం మరింత చేరువ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్ హెచో డా. జి. గీతాబాయికి సూచించారు. గర్భిణీలు, బాలింతలు, కౌమారదశ పిల్లల్లోని రక్తహీనత బాధితులను గుర్తించి ఐరన్ సప్లిమెంట్స్తో పాటు పోషకాహారాన్ని అందించాలన్నారు. జిల్లాలో సంక్రమిక. అసంక్రమిక వ్యాధుల సర్వే వేగవంతంగా పూర్తి చేయలని తెలుపుతూ, హైరిస్క్ పెగ్నెంట్ ఉమెన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ



పెట్టలన్నారు. పాఠశాలల్లో- డ్రాపవుట్ పిల్లలను గుర్తించి తిరిగి వారిని పాఠశాలల్లో చేర్పించాలని విద్యాశాఖాధికారులకు సూచించారు. ఈ సమావేశంలో బందరు ఆర్ డివో ఐ. కిషోర్, జడ్పి సిఈవో శ్రీనివాసరావు, డ్వామా పిడి జి.వి. సూర్యనారాయణ, డిపివో నాగేశ్వరనాయక్, ఐసిడిఎస్ పిడి సువర్ణ, సిపివో వై. శ్రీలత, డిఈవో తాహెరా సుల్తానా, డిఆర్ డిఎ పిడి ప్రసాద్ పాల్గొన్నారు.

పకడ్బందీగా భూముల రీసర్వే : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వే పనులను కష్ణాజిల్లాలో పకడ్బందీగా సాగుతోందని, ఇప్పటివరకు జిల్లాలో 502 గ్రామాలకుగానూ 268 గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్ ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గురువారం విజయవాడ లోని తన కార్యాలయం నుండి రాష్ట్ర భూ పరిపాలనా శాఖ కమిషనర్ సాయిప్రసాద్.. సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి.."జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష" పథకం కార్యాచరణ, అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి తన చాంబర్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ. కిషోర్ తదితరులు హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం.. సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు రీసర్వే, భూ రికార్డుల స్వచ్ఛీకరణ ప్రక్రియను పూర్తి చేయగలిగామని భూహక్కు పత్రాలను కూడా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో భూముల స్వచ్ఛీకరణ ప్రక్రియను ప్రణాళికా బద్ధంగా ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ సర్వే శాఖ ఏ డి గోపాల్ రాజా, కలెక్టరేట్ తహసిల్దార్ ఎం. హరినాథ్, ల్యాండ్ అండ్ సర్వే కార్యాలయ సూపర్నడెంట్ రాధికా తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ఖాతాదారుల సేవా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక పొట్టి శ్రీరాములు వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌బిఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అన్నవరపు పాండు రంగారావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ మచిలీపట్నం ఆర్బీఓ ఫైనాన్స్ మేనేజర్ కిషోర్ నాయక్, వేదవాగ్ సిస్టమ్స్ డీఎం యుగంధర్, చల్లపల్లి ఎస్బీఐ మేనేజర్ కె.ఆనంద్ కుమార్, నిర్వాహకులు సిహెచ్.శంకర్, ఖాతాదారులు, దుకాణదారులు పాల్గొన్నారు. ఖాతాదారుల సేవాకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని మండల తహసీల్దార్ ఎండి రహమాన్ మస్తానా అన్నారు. డోకిపర్రు పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ప్రజలకు జుదల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు జూజాలపై మగ్గు చూపకుండా సాంప్రదాయక పాటలను నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోసాల జ్యోతి, , గ్రామ కార్యదర్శ ఎస్ రమేష్ పోలీస్ రైటర్ కమలాకర్, కుమార్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** కోడి పందేలు నిర్వహించడం, పాల్గొనడం చట్టరీత్యా నేరమని చల్లపల్లి మండల తహశీల్దార్ కె. గోపాలకృష్ణ అన్నారు. హైకోర్టు ఆదేశానుసారం కోడి పందెములు జరగకుండా చూసేందుకు మండలస్థాయిలో, గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఇందుకు సంబంధించిన గోడ పత్రికను తహశీల్దార్ ఆవిష్కరించారు. మండల టీంలో తహశీల్దార్, ఎంపిడిఓ, ఎస్ ఐ, మండల పశు సంరక్షణ అధికారి సభ్యులుగా ఉంటారన్నారు. కోడి పందెములు నిర్వహించినా, పాల్గొన్నా చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహశీల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇవోపీఆర్డీ బి. అశోక్ , మండల పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి. మనోజ్, డాక్టర్ వి. వినోద్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఏ .పాండురంగారావు , డిప్యూటీ తహసీల్దార్ కుమార్ , సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కష్ణ మోహన్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ , విఆర్వోలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** వెల్దిపాడు గ్రామంలో కోడిపందేలపై నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఓ జి.ఎస్.వి శేషగిరిరావు మాట్లాడుతూ మండలలో 16 టీమ్స్ పని చేస్తున్నాయని, ఎక్కడైనా కోడిపందేలు, జూదాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కోడిపందేలు, జూదాలు వద్దు... సాంప్రదాయ క్రీడలు ముద్దు... అనే నినాదాలతో వెల్దిపాడు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వెల్దిపాడు గ్రామ సర్పంచ్ లాం నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం


ప్రజాశక్తి-చల్లపల్లి : ఎస్ఆర్‌వైఎస్‌పి జూనియర్ కళాశాల 1999-2001లో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఆత్మీయ కలయిక ఎంతో ఆహ్లాద భరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమం నకు హైదరాబాద్, చెన్నై, కర్ణాటక, విజయవాడ మరియు చల్లపల్లి పరిసర ప్రాంతంలలో పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తమకు చదువు నేర్పిన గురువులు విశ్రాంత ప్రిన్సిపాల్స్ రామారావు, తగిరిశ సాంబశివరావు, ప్రిన్సిపాల్ నరసింహరావులను సన్మానించారు. పాగోలు దుర్గా ప్రసాద్, లంకా సుబ్రహ్మణ్యం, వేముల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

స్వామి వివేకానంద జయంతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండలంలోని సింగలూరు గ్రామంలో ఆయన విగ్రహం వద్ద జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వైద్య నిపుణులు భాగ్యవిధాత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బండారు శ్యామ్ కుమార్ సహకారంతో వద్ధులకు దుప్పట్లు, చీరలు, విద్యార్థులకు డ్రస్సులను అందజేశారు. బి.వి.పి అధ్యక్షులు జై, సిహెచ్ విజయకుమార్, ఐడిఐబి మేనేజర్ వినయ్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ, సోమరాజు, నాగమల్లేశ్వరరావు, శివశ్రీ పాల్గొన్నారు.

'లెజెండ్స్ సోషల్ సర్వీసెస్' సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-కోడూరు : లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి నేటికీ 20 సంవత్సరాలు పూర్తయ్యాయి. స్థాపించిన నాటి నుంచి అవనిగడ్డ నియోజకవర్గం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వందల కుటుంబాలకు బాసటగా నిలిచి వారి ఎదుగుదలకు మరియు సామాజిక ఆర్థికపరమైన అంశాలలో తోడ్పాటున అందిస్తున్నారు లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అధ్యక్షులు పూతబోయిన అయ్యప్ప స్వామి. ప్రస్తుతం అయ్యప్ప స్వామి ఉద్యోగ పరంగా అమెరికాలో ఉంటున్న తాను చేస్తున్న సేవలు మాత్రం లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు నిరంతరం కొనసాగిస్తూనే ఉంటున్నారు. వాటిలో ఆర్థికపరంగా ఇబ్బందులు పడుతూ ఉన్నత చదువులు కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేద విద్యార్థులకు మార్గదర్శకులై హాస్టల్ ఫీజులు చెల్లించడం, కాలేజీ ఫీజులు చెల్లించడం లాంటి కార్యక్రమాలు చూసి వారి ఎదుగుదలకు లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ తోడ్పడును అందించింది. అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పడుతున్న వారికి, కుటుంబ పోషణం గడవక ఇబ్బందులు పడుతున్న వారికి లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ గత 20 సంవత్సరాలుగా మేమున్నామని భరోసా కల్పించింది. అలాగే హరిత విప్లవం పేరుతో అవనిగడ్డ నియోజకవర్గంలో ఘంట సాల, చల్లపల్లి, మోపిదేవి, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఏడాది రక్తదాన శిబిరాలు నిర్వహించి యువత రక్తదానం చేయాలని మోటివేట్ చేసి వారి చేత రక్తదానం చేయించి ఎంతోమందికి ప్రాణదాతలుగా ఉపయోగపడ్డారు. జాబ్ డ్రైవ్ లు నిర్వహించి ఎన్నో వందల కుటుంబాలకు లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ ఉపాధి చూపారు. ఈ సందర్భంగా లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ గురువారం ఉదయం కోడూరులోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం మచిలీపట్నంలోని వద్ధాశ్రమానికి వెళ్ళి వద్ధులకు భోజనం ఏర్పాటు పళ్ళు, బ్రెడ్ లాంటివి అందించారు. గురువారం



సాయంత్రం కోడూరు లోని గంగానమ్మ తల్లి గుడిసెంటర్ వద్ద లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు స్వామి వివేకా నంద జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులు నేర్పించారు. అనంతరం లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ స్థాపించి 20 సంవత్సరాల అయిన సందర్భంగా 20 కేజీల కేకును కట్ చేశారు.

ముగిసిన తంబి నవదిన ప్రార్థనలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం పెద్ద అవుట పల్లిలో బ్రదర్ జోసఫ్ తంబి నవదిన ప్రార్థనలు గురువారంతో ముగిసాయి. రెవ. ఫాదర్ గెడ్డం జోజి అజిత్సింగ్ నగర్ విచారణ



కర్తలు, విజయవాడ మేత్రాసణం నుండి నేటి దివ్యపూజా బలిని సమర్పించారు. "క్రీస్తును అనుసరించుటలో తంబిగారి సుమాతక" అను అంశముపై బోధించారు. తంబిగారు క్రీస్తును పరిపూర్ణముగా అనుసరించారు. క్రీస్తు బోధనలకై తన జీవితాన్ని సమర్పించుకున్నారు. క్రీస్తును అనుసరించుటలో తంబిగారి క్రైస్తవులందరికి సుమాత్రుక, ఆదర్శం అని రెవ. ఫాదర్ గెడ్డం జోజి తన ప్రసంగములో వివరించారు. క్రీస్తును అనుసరించాలంటే, విశ్వాసం, నమ్మకం, వినయం, విధేయత అను సుగుణాలు ఉండాలని చెప్పారు. నేటి దివ్యపూజా బలిని, ఆత్కూరు గ్రామ సంఘస్తులు కొనియాడారు. ప్రత్యేకముగా తంబిగారి మధ్యస్థ ప్రార్థన కోరువారి కొరకు ప్రార్థన చేసారు. ఈ కార్యక్రమములో, పలువురు గురువులు, విశ్వాసులు పాల్గొన్నారు. తదనంతరం, వచ్చిన గురువులకు, ఘనముగా సన్మానం చేసారు. పూజానంతరం పుణ్యక్షేత్ర రెక్టర్ రెవ. ఫాదర్ సుధాకర్ లారెన్స్ మాట్లాడుతూ నవదిన ప్రార్థనలు ముగిసాయని చెప్పారు. ఈ తొమ్మిది రోజుల నవదిన ప్రార్థనలు విజయవంతముగా జరగడానికి కషి చేసిన వారందరికి, గురువులకు, విశ్వాసులకు, భక్తులకు, ముఖ్యముగా పెద్దవుటపల్లి విచారణ సంఘస్తులందరికి హదయ పూర్వకంగా కతజ్ఞతలు తెలిపారు. అలాగే, బ్రదర్ జోసఫ్ తంబిగారి 78వ వర్ధంతి మహోత్సవాలను దిగ్విజయం చేయాలని, దానికై ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. మహోత్సవాలకు అందరికీ స్వాగతం అని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విప్లవాత్మకమైన ఆదర్శ సంక్షేమ పాలన అంది స్తుందని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గన్నవరం నియోజకవర్గంలో ఎంతో ఉత్సాహంగా సాగుతోం దన్నారు. ఎమ్మెల్యే వంశీ ప్రతి గడపను సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తునట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం, సాంకేతిక కారణాలతో ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే అందించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. వచ్చే ఎన్నికలలోనూ వైసీపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు.

నోబుల్ కళాశాలలో సంక్రాంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : స్థానిక నోబుల్ కళాశాలలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ జె ఎర్నెస్ట్ ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంప్రదాయ సంక్రాంతి పండుగ విశిష్టత వివరించారు. ఇది భారతీయ గొప్ప పండుగలలో సంక్రాంతి ఒకటని తెలిపారు. శీతాకాలం ముగింపు, కొత్త పంట కాలం ప్రారంభాన్ని సూచిస్తుందని చెప్పారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి రంగోలి, వ్యాసరచన నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. గంగిరెద్దులాటలు, గాలిపటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల విభాగం ముగ్గుల పోటీలలో ఎస్ డి లేఖ, కె శశి, జి మంజు విజేతలుగా నిలిచారు. అధ్యాపక విభాగంలో పి కమలా కుమారి అండ్ టీమ్ మొదటి, పి శాంతి అండ్ టీమ్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటరుగా ఎం గోపి కష్ణ, పర్యవేక్షకులుగా ఇ సుధాకర్, విజయ కుమార్ లు వ్యవహరించారు. అధ్యాపకులు ఆనంద్ రాజు, అధ్యాపకేతర సిబ్బంది షాలిని, మంజులా, బ్యూలా, జోష్న, గ్లాడిస్, శాంతిరాణి, డానియేల్ సంజీవరావు, చిత్రంజన్ దాస్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనమలూరు:** తాడిగడప పురపాలక సంఘం పరిధిలోని సూర్య విద్యానికేతన్ స్కూల్‌లో సంక్రాంతి సంబంరాలు వైభవంగా జరిగాయి. ముందుగా విద్యార్థులు ముగ్గులు వేసి అలరించారు. పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసినట్లు స్కూల్ యాజమాన్యం తెలిపింది.



తరతరాలు స్మరించుకునేలా అంబేద్కర్ స్మృతివనం

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున



పనులను పరిశీలిస్తున్న మంత్రులు నాగార్జున, సురేష్

ప్రజాశక్తి-విజయవాడ

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను భావితరాలు స్మరించుకునే విధంగా అంబేద్కర్ స్మృతివనం నిర్మిస్తున్నట్లు కమిటీ చైర్మన్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. నగరంలోని స్వరాజ్ మైదానంలో నిర్మాణం జరుగుతున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు పనులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా విజయవాడ నగర నడిబొడ్డున అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సిఎం జగన్ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. నిర్మాణ పనులకు ఎంతైనా ఖర్చు చేస్తామని, ఇప్పటికే రూ.248 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఏప్రిల్ 14వ తేదీ నాటికి పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయనున్నామన్నారు. ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ భావితరాలకు అంబేద్కర్ జీవిత విశేషాలను తెలియజేసి ఆయనను స్మరించుకునేలా చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కె.హర్షవర్ధన్, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శ్యామల, ఏపిఐఐసి ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీనివాస్ ప్రసాద్, డిప్యూటి జోనల్ మేనేజర్ రహీమ్, కెసిపి ప్రాజెక్టు డైరెక్టర్ పి.వాసుదేవరావు, ప్రాజెక్టు మేనేజర్లు కె.కృష్ణమోహన్, జావీద్ తదితరులు ఉన్నారు.



రోడ్ టాక్స్ పెంపును ఉపసంహరించుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రోడ్ ట్యాక్స్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని మండల సిఐటియు అధ్యక్షుడు దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఆటో రంగం కార్మికులు పోలీస్‌స్టేషన్ సెంటర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే డీజిల్ పెట్రోల్ ధరలు పెరిగి ఆటో కార్మికులు ఇబ్బంది పడుతుంటే రోడ్ ట్యాక్స్ విధించడం తగదన్నారు. రోడ్ ట్యాక్స్ పెంచడం వల్ల ఆటో రంగం కుదేలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఆటో రంగం కార్మికులు పాల్గొన్నారు.

13, 14 తేదీల్లో నిరసనలు

ప్రజాశక్తి-విజయవాడ: రోడ్ ట్యాక్స్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతూ శుక్ర, శనివారాల్లో నిర్వహిస్తున్న ఆందోళనలను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు, ఎన్టీఆర్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో కోరారు.

యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: నగరంలోని కలెక్టరేట్లో కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు గురువారం స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిగా, మార్గ నిర్దేశకునిగా స్వామి వివేకానంద ఉన్నారని అన్నారు. దేశ ఖ్యాతిని, సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లోనూ ఆయన గురువు రామకష్ణ పరమహంస పేరు మీదుగా రామకష్ణ మిషన్, రామకష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజ సేవకు అంకితం చేశారన్నారు. 1893 సెప్టెంబర్ 11న అమెరికాలోని చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనానికి దేశ ప్రతినిధిగా స్వామి వివేకానంద హాజరై ప్రారంభ ఉపన్యాసంతో ప్రపంచ నేతలను ఆకట్టుకున్నారన్నారు.

విజేతలకు కలెక్టర్ అభినందన

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారిని కలెక్టర్ ఢిల్లీరావు అభినందిచారు. ఈనెల 7 నుండి 10వ తేదీ వరకు కెబిఎన్ కళాశాల, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన వ్యాసరచన, ఎలక్యూషన్, డిబేట్, క్విజ్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి కలెక్టర్ షీల్డ్, ప్రశంసా పత్రాలను అందచేశారు.

'అంబేద్కర్ జీవితం' నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-నందిగామ: పట్టణంలోని గాంధీ సెంటర్‌లో దళిత చైతన్య వేదిక, స్నేహ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన అంబేద్కర్ జీవిత నాటక ప్రదర్శన ప్రజలను ఆలోచింపచేసింది. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ పాల్గొని అంబేద్కర్ పాత్రధారులను, కళాకారులను అభినందించారు.

ఇంటింటికీ తాగునీరు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కంచికచర్ల: గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీరు సక్రమంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. కంచికచర్ల గ్రామ పరిధిలో అరుంధతి కాలనీలో కొత్తగా వేసిన పైపులైన్ ద్వారా ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాప్‌లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకరరావు, వైసిపి నాయకులు వేల్పుల శ్రీనివాస్, దేవరకొండ గురవయ్య, నారిశెట్టి శ్రీనివాస్, వంగా శ్రీనివాసరావు, కార్యదర్శి కనగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌చార్ట్ అమలు చేయడంలేదు

మంత్రి సురేష్‌కు మహిళా పోలీసుల వినతి



ప్రజాశక్తి-విజయవాడ: జాబ్‌చార్ట్‌ను అమలు చేయించకుండా, ఇష్టారాజ్యంగా అన్ని రకాల పనులకు వినియోగిస్తుండటంతో పని భారంతో పాటు అనేక విధాలుగా ఇబ్బందులు పడాల్సి వస్తోందని నగర పరిధిలోని ఆయా సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వద్ద వాపోయారు. నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద మహిళా పోలీసులు సమస్యలతో కూడిన వినితిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలోని ప్రజలకు రక్షణ, శాంతిభద్రతల కల్పనకు మాత్రమే తమను వినియోగించకుండా, అడ్డదిడ్డమైన పనులు చేయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికయినా మహిళా పోలీసులను నిర్దిష్టమైన శాఖలోకి చేర్చాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు.

14 నుండి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-గంపలగూడెం: సంక్రాంతిని పురస్కరించుకొని ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు కబడ్డీ పోటీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలు హైస్కూల్ గ్రౌండ్ వెనుక కోత మిల్లు పక్కన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9885799208, 9542609644 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ముగిసిన కబడ్డీ టోర్నమెంట్

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆంధ్రా - తెలంగాణల రాష్ట్రస్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలు ఘనంగా ముగిశాయి. పోటీల్లో గెలుపొందిన వారికి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి రూ.20116 కూనపరాజుపర్వ, రెండో బహుమతి రూ.15116 ఎల్ఆర్ఆర్-2, మూడో బహుమతి రూ.10,116 ఎల్ఆర్‌డి-4 సాధించాయి. ఈ కార్యక్రమంలో విజయబాబు, టిడిపి మండల అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, బొమ్మిన కోటేశ్వరరావు, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయ్‌కుమార్, కమిటీ సభ్యులు అయ్యంకి వెంకట్, చాట్ల చంటి, సుబ్బు, సగ్గుర్తి ఏసు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ టాక్స్ పెంపు దుర్మార్గం

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం రోడ్ టాక్స్‌లు విపరీతంగా పెంచి రవాణా రంగంపై పెద్దఎత్తున భారాలు వేయడం తగదనీ, వెంటనే ఉపసంహరించుకుని రవాణా రంగాన్ని ఆదుకోవాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. ఇప్పటికే గతుకుల రోడ్లతో రిపేర్లు, స్పేర్‌పార్టుల భారాలు, నిరంతరం డీజిల్, పెట్రోల్ ధరల పెరుగుదల, గ్రీన్ ట్యాక్స్‌లతో కరోనా ప్రభావ సంక్షోభంలో ఉన్న రవాణా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం మరో భారం మోపడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు ఉందని పేర్కొన్నారు. త్రైమాసిక రోడ్‌ట్యాక్స్ పెంపుతో ఈ భారం రూ.200 కోట్ల వరకు ఉందని తెలిపారు. ఈభారం పరోక్షంగా ప్రజలపై పడుతుందని తెలిపారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసరాల ధరలు, పన్నుల భారంతోను, ఉపాధి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇటువంటి అదనపు భారాలు మోపటం తగదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రధాన రోడ్లతోపాటు, స్థానిక రోడ్ల అభివద్ధికి ఇటీవల కాలంలో చేసింది శూన్యమని, ప్రమాదాలు ఎక్కువైనా పట్టించుకునే నాథుడు లేడని పేర్కొన్నారు. టాక్స్ పెంపునకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు, వాహన యజమానులు చేసే న్యాయమైన ఆందోళనలకు తమ పార్టీ పూర్తి సంఘీభావం తెలుపుతోందని పేర్కొన్నారు.

డాక్టర్ తేజస్వినికి కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-విజయవాడ: జోధ్ పూర్ ఎయిమ్స్ జనరల్ మెడిసిన్‌లో మాస్టర్ డిగ్రీ పూర్తీచేసిన ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన బాణావతు తేజస్వినికి న్యూఢిల్లీలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రధానితో కలిసి వీక్షించే అవకాశం రావడం అభినందనీయమని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. ఈ మేరకు డాక్టర్ తేజస్విని గురువారం కలెక్టర్‌ను కలిశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాని బాక్స్ నుండి గణతంత్ర వేడుకలను వీక్షించేందుకు 50 మంది ప్రతిభ వంతులైన విద్యార్థులు ఎంపికయ్యారని, వీరిలో విజయవాడ గుణదల ఎన్టీఆర్ కాలనీకి చెందిన తేజస్విని కూడా ఉండడం అభినందనీయమన్నారు. తేజస్విని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసి ప్రతిభ కనుపరచి విద్యార్థిగా డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, డాక్టర్ రంగం సత్యనారాయణ శేషరామ్ మెమోరియల్ గోల్డ్ మెడల్ అవార్డు, ఉప్పల సత్యనారాయణ బయో కెమిస్ట్రీ గోల్డ్ మెడల్ అవార్డులను అందుకున్నారని తెలిపారు. ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ జనరల్ మెడిసిన్లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి ఉత్తమ విభాగంలో డాక్టర్ పరుచూరి బ్రహ్మయేశ్వరావ్ గోల్డ్ మెడల్ అవార్డును అందుకున్నారని తెలిపారు.





వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ : ఎస్ఇ

ప్రజాశక్తి-విజయవాడ

విద్యుత్ అంతరాయాన్ని తగ్గించి, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ఉమ్మడి కృష్ణాజిల్లా విద్యుత్ శాఖ సూపరింటిండింగ్ ఇంజినీర్ (ఎస్ఇ) ఎ.మురళీమోహన్ అన్నారు. నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఎలక్ట్రిఫికేషన్ వర్క్‌ను త్వరగా పూర్తి చేసి, లబ్ధిదారులకు సర్వీసులను త్వరగా ఇవ్వాలని కోరారు. వ్యవసాయ డిబిటి స్కీమ్‌లో మిగిలిన రైతుల నుంచి ఈ నెలాఖరులోపు బ్యాంక్ అకౌంట్ నెంబర్లను సేకరించాలని ఆదేశించారు. వంద శాతం రెవెన్యూ కలెక్షన్స్ చేయాలని, ప్రభుత్వం కార్యాలయాల నుంచి కూడా బకాయిలు వసూలు చేసి సంస్థ మనుగడకు తోడ్పడాలని ఆదేశించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఉద్యమం ఉధృతం

(మొదటి పేజీ తరువాయి)

సింగపల్లి యల్లారావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు ఎస్.జ్యోతిబాస్, టి.తిరుపతమ్మ, దనికొండ వెంకటేశ్వరరావు, జె.విజయలక్ష్మి అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. నాయకులు టి.ప్రవీణ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. నగర ప్రధాన కార్యదర్శి ఎం డేవిడ్ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. మహాసభ నుద్దేశించి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ కార్మిక చట్టాలను నీరుగార్చి, పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తోందన్నారు. సిఐటియు నాయకులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన కార్మిక కుటుంబాలకు న్యాయం చేయకుండా ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తోందన్నారు. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు తాత్కాలిక ఉద్యోగులుగా వేతనాలిస్తూ, నవరత్నాలు, సంక్షేమ పథకాలను వారికి రద్దు చేయడం తగదన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు లక్షలాది రూపాయలు వేతనాలు, పెన్షన్లు ఇస్తూ జీవితాంతం శ్రమజేసిన కాంట్రాక్టు కార్మికులకు ఎటువంటి పెన్షన్లు లేకపోవడం అన్యాయమన్నారు. ఈ మహాసభలో సిఐటియు విజయవాడ పశ్చిమ సిటీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ బోయి సత్యబాబు, నాయకులు కె.దుర్గారావు, డి.రాజు, ఇవి.నారాయణ, ఎం.సీతారాములు పాల్గొన్నారు. యూనియన్ స్థాపించినప్పటి నుండి ఇప్పటి వరకు విశేష కృషి చేసిన సీనియర్ నాయకులు సింగంపల్లి యల్లారావు, సాదరబోయిన చిన సుబ్బారావు, గండికోట వీరయ్యను సత్కరించారు. ప్రజానాట్యమండలి కళాకారులు పలు విప్లవ గేయాలను ఆలపించారు.



సీనియర్ నాయకులను సత్కరిస్తున్న బాబూరావు, కాశీనాథ్, ఉమా, శ్రీనివాస్

బెరాకా మినిస్ట్రీస్‌కు కలెక్టర్ ప్రశంస

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

అవసరాలను గుర్తించి చేయూత నివ్వడం గొప్ప విషయమని బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్‌ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష ప్రశంసించారు.



చెక్కులను అందజేస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌భాషా

మచిలీపట్నం గురువారం నాడు కలెక్టర్ ఛాంబర్ లో బెరాకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం స్థానికులకు, పాత్రికేయ పిల్లలకు చేయూత అందించారు. విద్య, వైద్యం, క్రీడలు కోసం రూ:4 లక్షలకు సంబంధించిన చెక్కులను, చదువు నిమిత్తం ల్యాప్ టాప్ ను బెరాకా మినిస్ట్రీస్ నిర్వహకులు కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిరెడ్డి డానియల్, సూరత్ ప్రసాద్ వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవిలో శుక్ర, శనివారాల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని ఎంపీపీ రావి దుర్గావాణి, జెడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, మండల టీడీపీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ, ఎంపిపి,జెడ్పీటీసీల ఆధ్వర్యంలో నిర్వహించే సంబరాల్లో భాగంగా శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా కలర్ టివి, రెండో బహుమతిగా గ్రైండర్, మూడవ బహుమతిగా మిక్సీలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కన్సొలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 14న భోగి పండుగను పురస్కరించుకుని ఉదయం భోగి మంటలతో ప్రారంభమవుయని వివరించారు. చిన్నారులకు భోగి పండ్లు పోస్తారని తెలిపారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేస్తారని నిర్వాహకులు తెలిపారు.

రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-మోపిదేవి

రెడ్ క్రాస్ కృష్ణాజిల్లా శాఖ సేవలు ప్రశంసనీయమని మోపిదేవి వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు అన్నారు. రెడ్ క్రాస్ జిల్లా శాఖ సహకారంతో మోపిదేవి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో పెద్ద కళ్లేపల్లిలో పారిశుధ్య కార్మికులకు హైజినిక్ కిట్లు, మాస్కులు అందచేశారు. వీఆర్వో, రెడ్ క్రాస్ సభ్యులు రమణ సహాయంతో స్వెటర్లు అందచేశారు. వైస్ ఎంపీపీ సీతా రామాంజనేయులు, గ్రామ ప్రముఖులు అరజా కిరణ్ కాంత్ చేతులమీదుగా పారిశుధ్య కార్మికులకు అందచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి సబ్ బ్రాంచ్ ప్రతినిధులు అనునిత్యం ప్రజల సేవలో, సమాజ సేవలో భాగస్వాములు కావటం అభినందనీయం అని అన్నారు. రెడ్ క్రాస్ మోపిదేవి శాఖ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, ఉపాధ్యక్షులు రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ కందుల సీతారామయ్య, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





నివాళులర్పిస్తున్న హరిబాబు, నాయకులు

నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాగేశ్వరరావు

సంతాప సభలో హరిబాబు నివాళి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

సోషలిజం ద్వారానే సమసమాజం సిద్ధిస్తుందని నమ్మి, ఆచరించిన వ్యక్తి బడుగు నాగేశ్వరరావు ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు కొనియాడారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మతిచెందిన వల్లూరు పాలెం సిపిఎం నేత బడుగు నాగేశ్వరరావు సంతాప సభ గురువారం నిర్వహించారు. గ్రామ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంతాప సభలో హరిబాబు మాట్లాడారు. వల్లూరుపాలెంలో సిపిఎం అభివృద్ధికి, ప్రజా సమస్యలపై పోరాటంలో నాగేశ్వరరావు ముందుండేవారని గుర్తుచేశారు. గతంలో ఇసుక ముఠా కార్మికుల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా ప్రభుత్వాలు ఇసుక క్వారీల్లో యంత్రాలను ప్రవేశపెట్టే దిశగా ప్రయత్నించగా బడుగు నాగేశ్వరరావు యంత్రాలను క్వారీలోకి నిషేధించే ఉద్యమానికి ప్రముఖ పాత్ర పోషించారని గుర్తుచేశారు. బడుగు నాగేశ్వరరావు కుటుంబం సిపిఎంతో విడదీయలేని బంధాన్ని పెనవేసుకుందన్నారు. ఆయన భార్య ధనలక్ష్మి సైతం సిపిఎం తరపున ఎంపీటీసీ అభ్యర్థిగా నిలబడి విజయం సాధించారని గుర్తు చేశారు. తుది శ్వాస విడిచే వరకూ బడుగు నాగేశ్వరావు పార్టీకి నిబద్ధుడై అభివృద్ధికి అహర్నిశలు పనిచేశారని కొనియాడారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శివనాగేంద్రం, తోట్లవల్లూరు మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, వల్లూరు పాలెం గ్రామ కార్యదర్శి ఏమినేని లెనిన్, జుజ్జవరపు యోసేపు, బడుగు మదన్, సింహాద్రి రాంబాబు, ఒంద్రు నాగేశ్వరరావు, గుడిసె వెంకటసుబ్బారావు, ఏమినేని సాంబయ్య, కొండలు, ప్రభుదాస్, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఉంగుటూరు మండలం ఆముదాలపల్లి గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. టిడిపి మండల అధ్యక్షులు డాక్టర్ ఆరుమళ్ల వెంకట కృష్ణారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పరిపాలన అధ్వానంగా తయారైందన్నారు. అన్ని రకాల ధరలు పెరుగుతున్నా నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు శూన్యమని విమర్శించారు. టిడిపి గ్రామ అధ్యక్షులు కొట్టిం మద్దిరామయ్య (వాసు), సెక్రటరీ దాసరి వెంకట రంగారావు, ఉప అధ్యక్షులు జయరాజు గుప్తా, అనిల్, సుబ్బారావు, సత్య నారాయణ, వెంకటేశ్వరరావు, జోజి, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పాల్గొన్న నాయకులు

అన్ని తరగతుల వారికి సంక్షేమ పథకాలు : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల అన్ని వదచీశీఅవగ ర్గాలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని తుంగలవారిపాలెం గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను లబ్ధిదారులకు వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. దీనిని తట్టుకోలేని కొన్ని పార్టీలన్నీ ఏకమై ప్రభుత్వంపై బురదజల్లు తున్నాయని విమర్శించారు. ఎన్ని పార్టీలు ఏకమై వచ్చిన రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి మరోసారి పట్టం కట్టేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేశారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ తుంగల వాసు దేవరాజు, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఇన్చార్జ్ ఎంపీడీవో పి శైలజ కుమారి, ఎంపిటిసి ఒ.నరేష్ బాబు, పొంగలి వారి పాలెం, వేకనూరు గ్రామ పార్టీ కన్వీనర్లు దొంగల పర్వతాలు, తుంగల వేణు, తుంగల లక్ష్మీనరసయ్య, గరికపాటి వెంకటేశ్వరరావు, గరికపాటి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



బుక్‌లెట్లు అందజేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

ఆర్థిక అంశాలపై అవగాహన అవసరం

రిజర్వు బ్యాంక్ ఎజిఎం హనుమకుమారి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ప్రతిఒక్కరూ ఆర్థిక విషయాలపై అవగాహన కల్గివుండాలని రిజర్వు బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ బ్యాంక్ ఆర్ కే.హనుమకుమారి అన్నారు. స్థానిక పట్టాభి ట్రైనింగ్ సెంటర్‌లో



మాట్లాడుతున్న ఆర్‌కె హనుమకుమారి

ఆర్థిక అక్షరాస్యతపై ఏర్పాటుచేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఆర్థిక అక్షరాస్యత పట్ల విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, పెన్షన్స్ దారులు,రిటైర్డ్ ఉద్యోగులు,వ్యవసాయ దారులకు ఆర్థిక విషయాల్లో అవగాహన అవసరమన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ ఆర్థిక విషయాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. కళాజాత వారిచే బుర్రకథ రూపం లో కూడా చెప్పించి ప్రతీఒక్కరికి అర్థం అయ్యేలా చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ హరి రామ్, లీడ్ బ్యాంక్ మానేజర్ సాయిరాం ,పట్టాభి డైరెక్టర్ నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం బహుమతులు అందజేశారు.

నానో యూరియాతో అనేక లాభాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు

పంటల్లో నానో యూరియా వాడి తక్కువ ఖర్చుతో నాణ్యమైన, అధిక దిగుబడులు సాధించొచ్చునని ఇఫ్కో జనరల్ మేనేజర్ ఎం.జగన్మోహన్ రెడ్డి అన్నారు. పెదఓగిరాల పీఏసీఎస్ వద్ద గురవారం నిర్వహించిన రైతు సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. నానో యూరియా వాడకం వల్ల ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కాలుష్యం తగ్గించి మంచి దిగుబడి పొందొచ్చునన్నారు. సాంప్రదాయ యూరియాతో పోల్చితే తక్కువ ధరలో కేవలం రూ.225 ఇఫ్కో అందిస్తోందన్నారు. అన్ని పంటలకు దీనిని వాడొచ్చునని ఏపీ మేనేజర్ టి.శ్రీధర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో నానో యూరియా లభిస్తుందన్నారు. త్వరలో నానో డీఏపీ, జింక్, కాపర్ అందుబాటులోకి రానున్నాయని ప్రకటించారు. ఫీల్డ్ ఆఫీసర్ జిందకిషోర్, పీఏసీఎస్ చైర్పర్సన్ బొమ్మ లక్ష్మారెడ్డి, సీఈవో జి. మధుకుమార్ రెడ్డి, సంఘ పాలకవర్గ సభ్యులు, సర్పంచ్ త్రిపురం లక్ష్మి పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.

పెండింగ్ ఇన్సెంటివ్‌లు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

విద్యుత్‌శాఖలో మచిలీపట్నం డివిజన్ పరిధిలోని మచిలీపట్నం, పామర్రు, పెడన, మచిలీపట్నం రూరల్ సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న స్విఫ్ట్ ఆపరేటర్లు తమకు రావాల్సిన పెండింగ్ ఇన్సెంటివ్స్ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.భాస్కరరావుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి మణిపాల్ మాట్లాడుతూ పామర్రు, మచిలీపట్నం సబ్ డివిజన్లో ఈపీఎస్‌కు సంబంధించి 16 నెలలు బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. కొత్త కాంట్రాక్టర్ కూడా ఆరు నెలల నుంచి ఈపీఎఫ్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. సబ్ స్టేషన్ లో సేఫ్టీ కి సంబంధించిన ఎర్త్ స్టిక్ లు బ్లౌజులు, హెల్మెట్లు గమ్ షూస్ కొన్ని సబ్‌స్టేషన్‌లో మెటిల్ స్రెచడ్డింగ్ లేక గ్రౌండ్ యార్టింగ్ తో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని సబ్ స్టేషన్‌లో టాయిలెట్లు లేక ఇబ్బందులు వ డ ం త ు న్నా ర ని పేర్కొన్నారు. కొన్ని పాత సబ్‌స్టేషన్ శ్లాబు కూడా పడిపోయే పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ స్టేషన్ల కార్మికులు, సిఐటియు కార్యదర్శి సిహెచ్ జయరావు, ఎం డి యూనిస్ పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

మొదటి పేజీ తరువాయి

కిటకిట

మేనేజర్ ఎంవై దానం ప్రజాశక్తికి వివరించారు. హైదరాబాద్‌- విజయవాడకు 35 సర్వీసులు, అలాగే విశాఖ, రాజమండ్రి, భీమవరం, రావులపాలెం, ఉత్తరాంధ్రకు మరో 60 సర్వీసుల వరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 10 నుండి విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వడంతో రాయలసీమ జిల్లాలకు 60 సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని ఈనెల 8 నుంచి 14వ తేదీ వరకు ప్రయాణికులను తరలించడం, అలాగే 15 నుంచి 18వ తేదీ వరకు ప్రయాణికుల తిరుగు ప్రయాణం కోసం సర్వీసులను నడుపుతున్నట్లు ఆర్‌టిసి అధికారులు వెల్లడించారు. అయితే గతంలో మాదిరిగా 50 శాతం చార్జీ పెంచి కాకుండా ఈసారి సాధారణ చార్జీలు మాత్రమే వసూలు చేస్తున్నారు. కానీ ప్రయాణికుల రద్దీకనుగుణంగా సర్వీసులు అందుబాటులో ఉండటం లేదనే విమర్శలు వస్తున్నాయి. హైయ్యర్ సర్వీసుల కాంట్రాక్ట్ కాలం ముగిసి పోవడంతో సుమారు 25 సర్వీసుల వరకు కొరత ఏర్పడిందని క్షేత్రస్థాయి సిబ్బంది చెబుతున్నారు. విజయవాడ మెయిన్ డిపోతోపాటు విద్యాధరపురం, గవర్నర్‌పేట 1, 2, ఆటోనగర్ తదితర డిపోల నుంచి ఆర్టీసి సర్వీసులను దూర ప్రాంతాలకు తిప్పుతున్నారు. దీంతో విజయవాడ నగరంతోపాటు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని రూరల్ ప్రాంతాలకు సర్వీసులు అందుబాటులో లేక ప్రయాణికులు అదనపు చార్జీలతో ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఆర్‌టిసి బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. ఆర్‌టిసి ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి (ఆర్‌ఎం) ఎంవై దానం, విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్ డిప్యూటీ సిటిఎం బషీర్ అహ్మద్‌తో సుమారు 100 మంది వరకు సిబ్బంది సంక్రాంతి విధులు నిర్వహిస్తున్నారు.

కొక్కొరో కో

ఒక్కోచోట కోడి పందెం బరి, పేకాట, గుండాట, ఇతర జూద క్రీడల నిర్వహణకు ఆయా ప్రాంతాల్లో జరిగే వ్యాపారాన్ని ఆధారంగా చేసుకుని మూడు రోజులకుగాను నిర్వాహకులు రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకు వివిధ శాఖల అధికారులకు ముడుపులు ముట్టచెప్పేందుకు సిద్ధమవుతున్నారు.

పోలీసుల మధ్య అంతర్గత పోరు

రాజకీయ వత్తిళ్లతో పోలీసు బాస్ చేతుల్లో అధికారుల నుండి కానిస్టేబుళ్ల వరకు క్రమ శిక్షణా చర్యలకుగురవుతున్న విషయం తెలిసిందే. కొంత మంది పోలీసు సిబ్బంది పేకాట నిర్వాహకులకు సహరికంచి దండీగా దండుకుంటున్నారని బహిరంగంగానే విమర్శలు వస్తున్నాయి. పండుగ రాకముందే పేకాట శిబిరాలపై రగడ మొదలైందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

IN THE COURT OF THE HONBLE XIII ADDL DISTRICT JUDGE- CUM - MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT NARASARAOPET
MVOP 12/2020

Between:
1. Gorantla @ Pallapothula Rajya Lakshmi
2. Gorantla Kavya
3. Gorantla Sambrajyam
4. Gorantla Anjaneyulu. ......Petitioners

VS

1. P.Ayyapa Swamy
2. Thirumala Cabs, rep by Authorized person, Muthyala Srinivasa Rao
3. National Insurance Company Limited, Narasaraopet. ....Respondents

సదురు పై నెంబరు MVOP లోని R2 , Thirumula Cabs, rep by Authorized person, Muthyala SrinivasaRao, Autonagar Vijayawada వారికి ఎన్నిసార్లు బేట కట్టినను వుండికూడా మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోకపోవుట చేత కోర్టు వారు మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కోర్టు వాయిదా తేది: 20-01-2023 తేదిన వేసినారు. కనుక ఆరోజున ఉదయం 10.30 ని॥లకు మీరు కాని మీ తరుపు వకీలు ద్వారా కాని హాజరై మీ తరుపున ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 20-01-2023

సింధుకూరి శ్రీనివాసరావు
షేక్ ఆఫిజున్నీసా
యం.గీతాభవానీ
అడ్వకేట్స్, నరసరావుపేట

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No 2949 of 2020

Between:-
Union Bank of India
[A Govt. of India undertaking]
[Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager&Authorized Officer,
...Plaintiff

A n d

Sri.G.Sridhar,
...Defendant

To
Sri.G.Sridhar, S/o. Sambasivarao,
Aged about 36 years, Occ:Business,
R/o.H.No.3-115, Old Vegitable Market Road, Jaggayyapet, Krishna Dist, A.P-521175.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,03,233-57ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 13-02-2023.

In case of your failure to attend before the Court on 13-02-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.1830 of 2021

Between:
Union Bank of India,
[A Govt. of India undertaking]
[formerly]Andra Bank rep.by Manager, Credit Card Division Head Office, Koti, Sultan Bazar, Hyderabad.
...Plaintiff

And

Mr.Daniel Babu Dasi,S/o Mr.Sahadevudu Dasi, Aged about 36yrs, Occ: Business, 76-17-538, Urmila Nagar,Bhavanipuram Vijayawada - 520012.
Or
Mr.Daniel Babu Dasi,S/o Mr.Sahadevudu Dasi, Aged about 36yrs, Occ: Business, Proprietor, Dev's furniture works, 76-17-433A, Urmilanagar, Bhavanipuram, Vijayawada – 520012.
...Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 1830 of 2021 on the file of Hon'ble XXI Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 1,65,292.26 pertaining to your credit card no ending with --4006. You are therefore directed to appear in person or through Advocate on 6.2.23 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli,Hyderabad.
Cell:98496-66587

ఉపాధ్యాయులంతా ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలి

పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు పిలుపు

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : ఉపాధ్యాయులంతా సంఘటితమై ప్రభుత్వ ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కష్ణాజిల్లా 47వ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం గురువారం గుడ్లవల్లేరులోని విజయ పాలసీతల కేంద్రం ఫంక్షన్ హాల్‌లో అత్యంత కోలాహలంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు జికనకారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతూ మారుతున్న విద్యారంగ పరిణామాల నేపథ్యంలో ఉపాధ్యాయులు మరింత ప్రభావితంగా పనిచేయాల్సిన ఉంటుందన్నారు. విద్యా రంగాన్ని నానాటికీ తిరోగమనంలోకి నెట్టేవిధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. గత సంవత్సరం లాగా జిల్లాలో జరిగిన ఉద్యమ కార్యకలాపాలు అధికారుల వైఖరి, వివిధ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యారంగ పరిణామాలు తదితర విషయాలను కూలంకుషంగా వివరించారు. మధ్యాహ్నం నుంచి జరిగిన ప్రతినిధుల సమావేశంలో విద్యారంగ విషయాలపై పలు తీర్మానాలను ఆమోదించారు. ఈకార్యక్రమంలో పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కష్ణ సుందరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.ఎ.ఉమామహేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు నీలం ప్రభాకర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జై.లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శి టి.సీతారామయ్య, లంక నరేంద్ర, కేఎల్ శ్రీనాథ్, జిల్లా శాఖ బాధ్యులు మండల శాఖ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డులు చేతబట్టి ఆందోళన నిర్వహించారు.

విధి విధానాలు ప్రకటించాలని ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఉమ్మడి కష్ణాజిల్లాలో రూ.2500 అలవెన్స్‌తో తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు జరపడంతోపాటు ఎటువంటి విధి విధానాలు ఖరారు చేయకుండా, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా కౌన్సెలింగ్ నిర్వహించడాన్ని నిరసిస్తూ గురువారం మచిలీపట్నంలోని కష్ణాజిల్లా విద్యాశాఖాధి కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ.సుందరయ్య, కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ విధివిధానాలు ఖరారు చేయకుండా ఎస్‌జిటిలను, స్కూల్ అసిస్టెంట్లను నియమించడం వల్ల భవిష్యత్తులో జీతాల సమస్య ఏర్పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే విధివిధానాలను ఖరారు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఖాళీలను బ్లాక్ చేయకుండా అన్నీ చూపాలని కోరారు. వీరిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించడంతో ఉపాధ్యాయులు గందరగోళంలో ఉన్నారని పేర్కొన్నారు. అందువల్ల ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సిఎస్‌సి నుండి విధి విధానాలు తీసుకుని ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర, ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల నాయకులు ఎం.కష్ణయ్య, డి.అపర్ణ, పి.లీల, రత్న కమల బాబు, రెడ్‌స్టార్, వెంకటేశ్వరరావు, ఎ.నరసింహారావు, ఎం.శ్రీనివాసరావు, ఎన్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భవానీ ద్వీపంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభం

భారీగా బోటు ఛార్జీలు పెంపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ భవానీ ద్వీపంలో గురువారం సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాజమండ్రికి చెందిన చెక్కభజన బృంద నాయకుడు యడ్లవల్లి అప్పారావు, జంగందేవర వేషధారణలో మిరియాల శేఖర్‌బాబు, పిట్టలదొర వేషధారణలో కుమారస్వామి, కొమ్మదాసరులు యడవల్లి చిరంజీవి, వి. మనోహర్, అడ్డతీగల, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కోయిదొరలు వరప్రసాద్, బాపిరాజు, అలాగే సోది వేషధారిణి వి.కామాక్షి తమ ప్రతిభను కనబర్చి సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మరోవైపు రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భవానీ ద్వీపంలో ఈనెల 16వ తేదీ వరకూ నిర్వహించే సంక్రాంతి సంబరాలకు బోటు ఛార్జీలను భారీగా పెంచారు. ఇప్పటివరకూ రూ.120 వసూలు చేసే బోటు టికెట్‌ను సంక్రాంతి రూ.300లకు పెంచారు. పిల్లలకు రూ.150లు వసూలు చేస్తున్నారు. దీంతో పర్యాటకులు లబోదిబోమంటున్నారు.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 195 Of 2022

Between:-
M/s. KAPIL CHITS (KOSTA) PVT. LTD, Kodad Branch, Represented by its Legal Officer, M.Narshima Raju S/o. Pichaiah, age about 39years, R/o. Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,

AND

1. Dharavathu Lakibai, W/o. Thulasiram, Age Above 78 years, Occ:Pensioner, R/o.H.No.17-84/1, Balaji Nagar, Kodad Town , Suryapet District.
2. Banavathu Ranga Nayak, S/o. Raju Naik, Age Above 47 years, Occ: Superintendent, (S.C.J),R/o.H.No.63-4-54, Water Tank Daggara, Padamata, Lambadipeta Venkateswarapuram, Vijayawada, krishna District.
3. Potharalanka Ragavaiah, S/o. Nancharaiah, Age Above 43 years, Occ: Jr. Asst, R/o.H.No.23-89, Velamapeta Village, Nuziveedu Mandal, Krishna District.
4. Banavathu Lalithabai, W/o. Ranga Nayak, Age Above 46 years, Occ: Teacher, R/o.H.No.63-4-54, Water Tank Daggara, Padamata, Lambadipeta Venkateswarapuram, Vijayawada, krishna District.

...Defendants/Opponents/Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series FKDT08H Ticket No.02 Which was sanctioned bearing Vide PSC No.332/2014 dated on 22-11-2014 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.

As on the date of filing disputed Claim is Rs. 6,121-00.

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 258 OF 2022

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & Dist.
...Disputant,

AND

1. Donga Venu, S/o. Venkateshwar Rao, Age about 41 years, Occ: Business, R/o. H.No. 2-2-8, Main Road, Poola Center, Suryapet Town & District.
2. Mallula Srinivasu, S/o. Adinarayana, Age about 51 years, Occ: Lineman, R/o. H.No. 12-110, Dongavari Veedhi, Buntumilli Pala Konduru, West Godavari District,A.P.
3. Bandi Venkateshwarlu,S/o.Musalayya, Age about 61 years,Occ:H.L.Handling Labour(FCI), R/o. H.No. 13-13, Pallapu Veedi, Bantum Pala Konduru eduruga, West Godavari Dist,A.P.
4. Bonthu Rama Chandar Rao, S/o. Suryanarayana, Age about 39 years, Occ: Pvt Employee,R/o. H.No. 2-12-2, Satyanarayana Nagar, Pedalanka, Krishna District, A.P.
5. Basani Mahesh, S/o. Somaiah, Age about 32 years, Occ: Business, R/o. H.No. 7-88/1, Komatipalli Village, Jajireddygudem, Kommala Mandal, Suryapet District.

...Opponents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT01J Ticket No.31 Which was sanctioned bearing Vide PSC No.109/2017 dated on 16-03-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.

As on the date of filing disputed Claim is Rs. 1,05,466-00 .

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 368 Of 2021

Between:-
M/s. KAPIL CHITS (KOSTA) PVT. LTD. Kodad Branch, Represented by its Legal Officer Sri. G. Upender S/o. Shambaiah, Age: 28 years, R/o. Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,

AND

1. Angajala Srinivasa Babu, S/o. Khasim, Age: 54 years, Occ: Sr.Asst , R/o. Q.No.A-3, NSC Old Camp Colony, Jaggaiahpet Town, Krishna District, A.P.
2. Bandela Mallikarjun, S/o. Pullaiah, Age: 49 years, Occ: Sr. Asst , R/o. Q.No.A/3, NSC Camp Colony, Nandigama Town, Krishna District, A.P.
3. Patharlapati Srinivasa Rao, S/o. Sathyanarayana, Age: 40 years, Occ: Lascar, R/o. H.No. 5-243, Krishna Balaji Nagar, Nandigama Town, Krishna District, A.P.
4. Gudikandula Yesupadam, S/o. Narsaiah, Age: 37 years, Occ: Lascar , R/o. Q.No.C1, NSC Camp Colony, Nandigama Town, Krishna District, A.P.

...Defendants/Opponents/Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series FKDT11G Ticket No.42 Which was sanctioned bearing Vide PSC No.355/2014 dated on 12-12-2014 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.

As on the date of filing disputed Claim is Rs. 51,503-00.

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA.

ముగ్గురు ప్రొఫెసర్లకు పిహెచ్‌డి పట్టాలు

గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలోని వివిధ విభాగాల్లోని ముగ్గురు అధ్యాపకులు పిహెచ్‌డి పట్టాలు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్ గురువారం తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న సల్మా బేగం జేఎన్టీయూ పిహెచ్‌డి పట్టా పొందారు. బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమనిస్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టాను అందజేసిందన్నారు. వై.సుబ్బారావు ఆంధ్ర యూనివర్శిటీ నుంచి పరిశోధన చేసినందుకుగాను పిహెచ్‌డి పట్టాను సాధించారన్నారు. పిహెచ్‌డి అందుకున్న అధ్యాపకులను కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ పి.కోదండ రామారావు, ఎంఆర్‌సి హెచ్ శాస్త్రి, డైరెక్టర్ డాక్టర్ బి.కరుణకుమార్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్రబాబు, సిఎస్‌సి విభాగాధిపతి డాక్టర్ ఎం.బాబూరావు, డాక్టర్ ఎస్.నారాయణ, డాక్టర్ సురేష్, డీకే పవన్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు వర్గం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా కెజి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

గన్నవరం : గన్నవరంలోని వివిఎస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, గౌరవ అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉదయ్ తేజలు హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలకు మరింత చేరువలో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సాధ్యమైనంత సమయం వారితో గడపగల్గితే వారికి చెడు ఆలోచనలు కలుగవన్నారు. తద్వారా మంచి మార్గంలో పయనించగలరన్నారు. ముఖ్య అతిథి సత్యనారాయణ మాట్లాడుతూ వ్యక్తిత్వం మనిషికి ఆభరణం లాంటిదన్నారు. పాఠశాలలో యుకెజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు సిఐ సత్యనారాయణ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కెజి విద్యార్థులు చక్కటి హావభావాలను ప్రదర్శిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బుడిబుడి నడకలతో వారు చేసిన నాట్యాలు, నృత్యాలుఅందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ రెవ. బ్రదర్. జిమ్మీ కురియోకోస్, రెవ. బ్రదర్. భల్లాజోసఫ్ , కెజి తరగతుల కోఆర్డినేటర్ ఏకాంబరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : ఆర్‌డిఒ

కలెక్టరేట్ (కృష్ణా) : కోడి పందేలు, జూద క్రీడలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బందరు ఆర్డీవో ఐ.కిషోర్ చెప్పారు.గురువారం తన కార్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా చట్టవిరుద్ధంగా నిర్వహించే కోడి పందేలు, ఇతర జూద క్రీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన . డివిజన్ తహశీల్దార్లు, పోలీస్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ బందరు డివిజన్లో కోడి పందేలు, జూదక్రీడలు ఏ మూలన జరిగినా తక్షణం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోడి పందేలు నిర్వహించటం, పాల్గొనటం, చట్టరీత్యా నేరమన్నారు. నింబంధనలు ఉల్లంఘించిన వారిపై జంతు హింస నివారణ చట్టం 1960 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో బందర్ డివిజన్ తహశీల్దార్లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద 160వ జయంతి

అవనిగడ్డ : స్వామి వివేకానంద 160వ జయంతిని అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. టిడిపి పార్టీ కార్యాలయం వద్ద వివేకానందుని విగ్రహానికి మాజీ సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు యా సం చిట్టిబాబు బచ్చు రఘునాథ ప్రసాద్, ఘంటసాల రాజమోహనరావు, అడపా శ్రీనివాసరావు, మేడికొండ అనిల్, బర్మా శ్రీనివాసరావు, చెన్ను గాంధీ, మెఘవత్ గోపి, లుక్కా శ్రీనివాసరావు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల వద్ద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెడ్ పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు, రామిశెట్టి వేణుగోపాలరావు నివాళులర్పించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తిమ్మన సుబ్బారావు, కోట కృష్ణమోహన్, తోట ఆంజనేయులు, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వీర కుమారి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి ఆధ్వర్యంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు అంకారు అధ్యక్షత వహించారు. ఇండియన్ రెడ్ క్రెస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ చైర్మెన్ వంగర శేషగిరిరావు ముఖ్యఅతిథిగా పాల్గొనిన్నారు. హెడ్ పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్సపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సిపిఆర్ డ్రెస్సింగ్ పేషంట్ ట్రాన్ఫర్ స్ట్రక్చర్ వంటి అంశాలపై ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ సాయి తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ఏజీ అండ్ ఎస్ఏస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్వామి వివేకానంద 161వ జయంతి నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ చోడవరపు బాపిరాజు, కార్యదర్శి శ్రీరామ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

చెత్త సమస్యను పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం పంచాయతీ పరిధిలో చెత్త డంపింగ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామస్తులు స్థానిక కోనాయిచెరువు ప్రాంతంలో గురువారం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలో 21 వార్డులు ఉండగా రోజూ 15 ట్రాక్టర్ల చెత్త వస్తున్న విషయం తెలిసిందే. ఈ చెత్తను ట్రాక్టర్ల ద్వారా గొల్లనపల్లి క్వారీ గోతుల్లో గతంలో పోసేవారు. అయితే చుట్టుపక్కల ఉన్న రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఏడాది క్రితం నుంచి సమస్య మొదలయ్యింది. గడచిన వర్షాకాలంలో చెత్తను ఆగిరిపల్లి రోడ్డుకు ఇరువైపులా పోశారు. వానలకు చెత్త కుళ్లిపోయి తీవ్రదుర్గంధం వెదజల్లింది. అటుగా ప్రయాణించే జనాలు వాంతులతో బాధపడ్డారు. ఈ క్రమంలో జిల్లా అధికారులు జోక్యం చేసుకుని ఆ చెత్తను మళ్లీ గొల్లనపల్లి ఏరియాలోని క్వారీ గోతుల్లోకి పోయించారు. ఆ తర్వాత మళ్లీ స్థానికులు అడ్డం పడడంతో చెత్తను ఆగిరిపల్లి రోడ్డు ఇరువైపులా పోయడం మొదలు పెట్టారు. కాల్చి వేయడంతో పెద్ద ఎత్తున పొగ రావడం వల్ల ఇళ్లలో ఉండలేని పరిస్థితి వచ్చిందని పాత గన్నవరం ఏరియా వారు గురువారం రోడ్డు ఎక్కారు. పొగతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నామని ఆరోగ్యం చెడిపోతుందని రోడ్డు పక్కన చెత్త పోయడానికి వీల్లేదని అడ్డం తిరిగారు. చెత్త రిక్షాలు,ట్రాక్టర్లు నిలుపుదల చేశారు. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి బాపూజీ పంచాయతీ స్థలం కావడంతో రోడ్డు పక్కన చెత్త వేస్తున్నామని, గొల్లనపల్లి ఏరియాలో చెత్త వేయడం సమస్యగా మారడంతో ఈ విధంగా చేయాల్సి వస్తుందని చెప్పారు. తాను సెలవులో ఉన్నానని వచ్చిన తర్వాత మాట్లాడి సర్దుబాటు చేస్తానని హామీఇచ్చారు. అయినా స్థానికులు అంగీకరించకపోవడంతో తహశీల్దార్ నరసింహారావు రంగంలోకి దిగి గొల్లనపల్లి ఏరియాలో వెళ్లి క్వారీ గోతులను చూసి వచ్చారు. ఎవరికి ఇబ్బంది లేని ఏరియాలను పరిశీలించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వారం రోజుల్లో చెత్త సమస్యకు పరిష్కారం చూపిస్తానని చెప్పడంతో స్థానికులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కాసర్నేని రంగబాబు, జాస్తి ఫణి, కొణసాని నాగేశ్వరరావు, చిలకపాటి సుబ్బారావు, కాసరనేని గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



నిరసనలో పాల్గొన్న గన్నవరం గ్రామస్తులు

త్రిపురనేని జీవితం ఆదర్శప్రాయం

ప్రజాశక్తి - గుడివాడ

కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి జీవితం వర్తమాన కవులకు ఆదర్శనీయమని సాహితీ ప్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు. గురువారం రాత్రి స్థానిక సిఐటియు కార్యాలయంలో కవిరాజు త్రిపురనేని రచనలు సమాజంపై ప్రభావం సదస్సుకు జి మాల్యాద్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కెంగార మోహన్ మాట్లాడుతూ సాహిత్యంలో అభ్యుదయ భావాలను ప్రచారం చేస్తూ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎల్ సురేంద్ర, గాంధీబాబు, డివి బోసు బాబు, బందారు రాధాకృష్ణ, ఎంఎస్వి సత్యనారాయణ, ఆర్ సీపీ రెడ్డి, రజిని, హఫీజా తదితరులు పాల్గొన్నారు **గుడ్లవల్లేరు :** కవిరాజు రామస్వామి సంస్కర్తగా చేసిన సేవలు నిరుపమానమని వక్తలు కొనియాడారు. స్థానిక గ్రంథాలయశాఖ భవనంలో గురువారం 'కవి రాజు రచనలు– సమాజంపై ప్రభావం' అనే అంశంపై సదస్సు జరిగింది. సాహితీ ప్రవంతి మండల కన్వీనర్ తలసిల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. రామస్వామి చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి అరికేపల్లి జయలక్ష్మి నరసింహారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పలువురు వక్తలు రామస్వామి సాహిత్యానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ ఆఫీస్ టైపిస్ట్ పీటర్, సోమరాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వక్త

వడ్డే ఓబన్నకు ఘన నివాళి

ప్రజాశక్తి-కోడూరు

భారత దేశ జాతీయ ఉద్యమ చరిత్రకు చెక్కని సోదర సమరయోధులు వడ్డే ఓబన్న అని కోడూరు మండల బీసీ సేన నేతలు తెలిపారు. వడ్డే ఓబన్న 216 జయంతిని కోడూరు మండల బీసీ సేన, వడ్డెర సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఐదోవార్డులో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వడ్డెర సంఘ అధ్యక్షులు, ఉమ్మడి కృష్ణా జిల్లా బీసీ సేన అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో బీసీ నాయకులు మాట్లాడారు. బ్రిటీష్ ఈస్టిండియా పరిపాలనను వ్యతిరేకిస్తూ గెరిల్లా మాదిరిగా ఉద్యమాన్ని నడిపిన మహా వ్యక్తిగా వివరించారు. వెనుకబడిన జాతుల పోరాటాలు, త్యాగాలను అందరూ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల బీసీ సేన అధ్యక్షులు కొండవీటి సురేష్, వడ్డెర సంఘం నాయకులు వేముల వెంకటేశ్వరరావు, తిరుపతి వీరాంజనేయులు, ఉప్పు చిన్న వెంకటేశ్వరరావు, బందారు రవీంద్ర, బత్తుల శ్రీహరి, తిరుపతి వెంకట నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** వడ్డే ఓబన్న 216వ జయంతి కార్యక్రమం సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఏపి వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, నాయకులు చల్లా చిన్నారావు, రేపని కొండా, బండి శ్రీను, ఉప్పు తల ఏడుకొండలు, చల్లా ప్రసాద్, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

పమిడిముక్కల జడ్‌పిటిసి రమణకుమారి

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పమిడిముక్కల జెడ్పీటీసీ సభ్యురాలు యేసుగు వెంకటరమణకుమారి అన్నారు. పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ సహకారంతో పమిడిముక్కల మండలంలోని ఐనంపూడిలోని సీతారామ సహకార బ్యాంక్ ఆవరణలో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రూ.40లక్షలతో అంచనా వ్యయంతో నిర్మిస్తు బహుళ సామర్థ్య కేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా యేసుగు వెంకటరమణకుమారి మాట్లాడుతూ పమిడిముక్కల మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఐనంపూడి గ్రామ సర్పంచ్ యేసుగ బేబీ, హనుమంతపురం గ్రామ సర్పంచ్ దిలీప్ కుమార్, కలపాల రాంబాబు, శొంఠి వెంకటేశ్వరరావు, పమిడిముక్కల మండల వైస్ ఎంపిపి కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, వేల్పూరు మాజీ సర్పంచ్ తిరుమలశెట్టి బోసుబాబు, వైసిపి నాయకులు యేసుగు వెంకటేశ్వరరావు, బండ్లపల్లి శ్యామ్, ఐనంపూడి సచివాలయం సెక్రటరీ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం : కైలే

ప్రజాశక్తి-పెదపారుపూడి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో పరిపాలన సాగుతోందని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. పెదపారుపూడి మండలం జమీదింటకుర్రు గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో కైలే అనిల్ కుమార్ పర్యటించారు. అనంతరం గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మిస్తున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోగం సురేష్, గ్రామ సర్పంచ్ పునుకొల్లు శివరామకృష్ణప్రసాద్, గోళ్ళ సోమేశ్వరరావు, అప్పికట్ల ఆశాజ్యోతి, పాతూరి రమేష్, మూల్పూరి హరీష, తహశీల్దార్ వి.నాగభూషణం, ఏపీడీఓ భాను, అంగన్వాడీ సూపర్‌వైజర్ ఎం.శివ నాగమణి, అంగన్వాడీ కార్యకర్త కె.సుశీల, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ పేట సిఐగా రవికుమార్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక ఆర్‌పేట సిఐగా ఆర్.రవికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం సీఐగా పనిచేస్తున్న కొండయ్యను వీఆర్‌కు పంపుతూ ఏలూరు డిఐజి పాలరాజు ఆదేశాలు జారీ చేశారు. డిఐజి ఆదేశాల మేరకు రవికుమార్ బాధ్యత స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్‌పి పి.జాషువాను మర్యాద పూర్వకంగా కలిశారు.

సైకో పాలన పోవాలి : రావి

ప్రజాశక్తి-గుడివాడ

సైకో పోవాలి, సైకిల్ రావాలనే వినూత్న కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. రాష్ట్రంలో జగన్, గుడివాడలో కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని)ల స్వార్థ రాజకీయ పాలన పోయి, ప్రజలు సుభిక్షంగా ఉండే టిడిపి పాలన రావాలని నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయదుర్గ అమ్మవారికి టిడిపి నేతలతో కలిసి రావి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యార్లగడ్డ సుధారాణి, పోలాసి ఉమ, డాక్టర్ గొర్జి సత్యనారాయణ, గోకవరపు సునీల్, షేక్ జానీ షరీఫ్, వేణుబాబు, ముళ్లపూడి రమేష్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల బండలాగుడు బల ప్రదర్శన

ప్రజాశక్తి - గుడివాడ సంక్రాంతి రైతు సంబరాల్లో భాగంగా గురువారం ఎన్టీఆర్ 2 వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు బల ప్రదర్శన పోటీలు ఉత్సాహ పూరిత వాతావరణంలో జరుగుతున్నాయి. రెండోరోజైన గురువారంనాడు నాలుగుపళ్ల విభాగానికి ప్రదర్శన నిర్వహించారు. నాలుగు పళ్ళు విభాగంలో పలు ఎడల జతలు పాల్గొని విజయం సాధించాయి. అనంతరం బహుమతి ప్రధానం జరిగింది.



వేద పాఠశాలను ప్రారంభిస్తున్న వెలంపల్లి తదితరులు

వేద పాఠశాల భవనం ప్రారంభం

ప్రజాశక్తి-భవనీపురం: స్థానిక 39డివిజన్ విద్యాధరపురం కామకోటి నగర్‌లో నూతనంగా నిర్మించిన వేద పాఠశాల పై అంతస్తును మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోను ఈ పాఠశాల భవనాన్ని తాను 2019లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎమ్మెల్యే నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. తిరిగి మళ్లీ దేవాదాయ శాఖ మంత్రిగా ఉండగా సీజీఎఫ్ నిధుల నుండి రూ.12 లక్షల ఇచ్చి పై అంతస్తును నిర్మించడం జరిగిందన్నారు. వేద పాఠశాలలో విద్యార్థులు మంచిగా చదువుకోవడానికి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్రాహ్మణుల అభివద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, మైలవరపు రత్నకుమారి, మైలవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం: ఎవరెన్ని అడ్డంకులు సష్టించినా తన ప్రజాసేవ పరంపర కొనసాగుతుందని ఐజా గ్రూప్ అధినేత, జనసేన పార్టీ నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా) అన్నారు. పేదలకు సంక్రాంతి కానుకను గురువారం ఆయన అందజేశారు. 44వ డివిజన్ మర్రిచెట్టు సెంటర్‌లో 250 మందికి, 45వ డివిజనులో మరో 250 మందికి నిత్యావసర సరుకుల కిట్స్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనివారపు శివ, వడ్డే వెంకట్, మైనర్ బాబు, షేక్ మున్నా, బాష, నాని పాల్గొన్నారు.



దుర్గమ్మ సన్నిధిలో తెలంగాణ మాజీ సిఎస్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం తెలంగాణ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ గురువారం ఆలయానికి విచ్చేశారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. అలాగే నీతి ఆయోగ్ సభ్యులు డా.వి. కె.సరస్వత్ దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు.



శ్రీకృష్ణదేవరాయల జయంతిని జరపాలి

ప్రజాశక్తి-విజయవాడ: శ్రీకృష్ణదేవరాయలు వారి జయంతి, వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి నిర్వహించాలని కాపు, బలిజ, తెలగ, ఒంటరి, తూర్పు కాపు, మున్నూరు కాపు రాష్ట్ర జెఎసి కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరిని కోరారు. ఈ మేరకు రాష్ట్ర జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మ శ్రీనివాస్ నాయుడు, రాష్ట్ర కన్వీనర్ పి దామోదర్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిరియాల రవికుమార్, గంగాల వీర, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ వీరన్న, ఎద్దుల రామలింగ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం ఏర్పాటు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: రోగుల సౌకర్యార్థం విజయవాడ సూర్యారావుపేటలో రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.65 లక్షలతో ఏర్పాటు చేసిన నూతన సంచార వైద్య వాహనాన్ని గురువారం జిల్లా కలెక్టర్ గాంధీ నగర్‌లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవనం నుండి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖను మరింత పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా యూత్ రెడ్‌క్రాస్‌ను ప్రోత్సహించి ప్రతి కళాశాలలోనూ రక్తదాన శిబిరాలను నిర్వహించి ఏడాదికి సుమారు 12 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించానున్నామన్నారు. సేకరించిన రక్తంలో నెలకు 100 యూనిట్ల రక్తాన్ని గిరిజనులకు, అట్టడుగునున్న పేద వర్గాలకు ఉచితంగా అందిస్తామన్నారు. సూర్యారావుపేటలో అత్యధిక ప్రైవేట్ ఆసుపత్రులు పనిచేస్తున్నాయని, వాటి సమీపంలో రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి రోగులకు అవసరమైన రక్తాన్ని అందుబాటులో ఉంచనున్నామన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు అవసమైన రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సేకరించిన రక్తాన్ని మాత్రమే వినియోగించేలా ఆదేశాలిస్తామన్నారు. యూత్ రెడ్ క్రాస్ టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రతి ఇంటిలోని సభ్యులకు హృద్రోగ లక్షణాలపై అవగాహన కల్పించి గుండెపోటును నివారించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సంచార వైద్య వాహనం ద్వారా వైద్య బందం జిల్లాలో పర్యటించి రోగులకు వైద్య సేవలు అందించడం తో పాటు దాతల నుండి రక్తాన్ని సేకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.సమరం, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఇళ్లా రవి, మేనేజర్ సిహెచ్.శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ టి.సునీత పాల్గొన్నారు.



5 నుంచి తిరుపతమ్మ తిరునాళ్లే



మాట్లాడుతున్న ఆర్‌డిఒ రవీందర్‌రావు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: వచ్చే నెల 5 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరుణాల మహోత్సవాలను అధికారులు సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలని నందిగామ ఆర్‌డిఒ ఎ.రవీందర్‌రావు పేర్కొన్నారు. గురువారం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సత్రంలో వివిధ శాఖల అధికారులతో ఆలయ చైర్మన్ చెన్నకేశవరావు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ విజయవాడ, జగ్గయ్యపేట, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, మధిర డిపో నుండి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడపాలని సూచించారు. ఐదు రోజుల పాటు గ్రామంలో మద్యం దుకాణాలను మూసివేయాలన్నారు. ఆలయ ప్రాంగణంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, 108 వాహనం అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకు తెలిపారు. నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. తొక్కిసలాట వంటి జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. మునేటిలో జల్లు స్నానం, ప్రత్యేకమైన కేశఖండశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒ లీల కుమార్, తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో ప్రసాద్‌రావు, జగ్గయ్యపేట సిఐ మురళి, స్థానిక ఎస్సై హరిప్రసాద్, వైద్యాధికారి ఇందిరా పాల్గొన్నారు.

పలుచోట్ల సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి క్రాంతి హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. తెలుగువారి సాంప్రదాయ దుస్తులతో విద్యార్థులు పాఠశాలలో సందడి చేశారు. పల్లె వాతావరణం ఉట్టిపడేలా ఆహ్లాదకర వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. పొంగలి, పులిహోర లాంటి పిండి వంటలతో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెనిగళ్ల మురళీమోహన్ పాల్గొన్నారు. జూపూడి సచివాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఇబ్రహీంపట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్స్న, ఎంపిడిఒ రామకృష్ణనాయక్, తహశీల్దార్ సూర్యారావు, జూపూడి గ్రామ సర్పంచ్ కాకి దేవమాత పాల్గొన్నారు. ఫెర్రీలో ఉన్న సహాయమాతా స్కూల్ ఆవరణలో గుడ్ సమారిటన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాలలోని దివ్యాంగ విద్యార్థులకు దాదాపుగా 30 మందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ సమారిటన్ సేవా సంస్థ అధ్యక్షులు చిట్టెలు కొటేష్, చిట్టెలు హరీష్, ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు హఫీజ్ ఖాద్రి, రాధ రంగా మిత్ర మండలి సభ్యులు నాగబాబు పాల్గొన్నారు.



విద్యార్థులు ఆలోచనలకు పదును పెట్టాలి



ఎక్స్‌పోను పరిశీలిస్తున్న కళాశాల కార్యదర్శి శ్రీనివాసు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టి నూతన ఆవిష్కరణలకు చొరవ చూపాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు అన్నారు. ఆ కళాశాల కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగం ఆధ్వర్యంలో స్టార్టప్ బిజనెస్ ఐడియా ఎక్స్‌పోను గురువారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాల కోసం కాకుండా వాటిని సష్టించే పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. తద్వారా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే విద్యార్థులకు కళాశాల అండగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఆలోచించి ముందుకు సాగితే అనేక నూతన అంశాలు, అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికవేత్త డి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సజనాత్మక ఆలోచనలతో ముందడుగు వేస్తే అనేక అవకాశాలు ఎదురవుతాయన్నారు. దానితో పాటుగా శ్రమించేతత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఎక్కడా విజయాలు తేలికగా లభించవన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు హేమంతకుమార్, వి.శైలజ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ గురువారం పర్యటించారు. ఈ వార్డులోని పలు సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రావెల్ రోడ్లు, సిసిరోడ్లు, మంచినీటి కుళాయిలు పలు సమస్యలు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

కబడ్డీ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో మైలవరం నియోజకవర్గం వ్యాప్తంగా 19 జట్లు పాల్గొన్నాయి. గురువారం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు, జలీల్ ఖాన్, ఖాజా రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండపల్లి పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ 51వ జన్మదిన వేడుకలు గురువారం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు, రాగాల రాము, జిల్లా కార్యదర్శి వేల్పుల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.